క్లుప్తంగా

సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న లక్ష్మి

ధన్వాడ: మధ్యాహ్నభోజన పథకం వంటకార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేటినుంచి నిరవధిక సమ్మెను నిర్వహించనున్నట్లు నాయకులు వెంకటేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో మధ్యాహ్న కార్మికులు మాట్లాడుతూ.. తమసమస్యల పరిష్కారం కోసం నేటినుంచి నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మి, వెంకటమ్మ, పద్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

మద్దూరు: అంగన్‌వాడీలు, ఆయాలు ఈ నెల 11నుంచి సమ్మెచేస్తున్న నేపథ్యంలో పూర్వ ప్రాథమిక విద్యకు, ఆహారలోపం లేకుండా పంచాయతీ కార్యదర్శుల ద్వారా కొనసాగిస్తున్నామని సీడీపీఓ రోజా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలాల పరిధిలోని అంగన్‌వాడీలను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు అప్పగించినట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యాకోసం ప్రతిరోజూ టీ–సాట్ చానెల్ వచ్చే ప్రసారాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులకు వాట్సప్ గ్రూపులో పోస్ట్‌చేయడం జరుగుతుందని వివరించారు.

మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి



దామరగిద్ద: మహిళ సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు అందించాలని, ఇప్పటివరకు ఉన్న రుణాలనుమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేసి తహసీల్దార్ మమతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జోషి స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



నర్వ: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య అన్నారు. మంగళవారం నాలుగోరోజూ రిలేదీక్షల సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన వెంబడే పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెడతామని నేటికి తొమ్మిదేళ్లు గడిచిన కాలయాపన చేస్తున్నారని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టే వరకు దీక్షలను కొనసాగిస్తారన్నారు. కార్యక్రమంలో బాలకిషన్, చిన్న ఆంజనేయులు, గురుమూర్తి, ఎల్లప్ప, జీవన్, నర్సిములు, కొండన్న, దామోదర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వెంకటయ్య, బోడితేజ, వెంకటేష్, భీమేష్, రాములు, రవి, శివరాజ్, అరుణ్, బాల్‌రాం, అంజప్ప తదితరులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

మక్తల్: కారు, బైక్ ఢీకొని ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పర్‌పల్లి స్టేజీ సమీపంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా.. మండలంలోని మాద్వార్‌కు చెందిన రాము మక్తల్‌కు వచ్చి ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణంలో ఉప్పర్‌పల్లి శివారులో నారాయణపేట నుంచి మక్తల్‌కు వస్తున్న కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు బాధితుడిని 108లో మక్తల్‌కు, అక్కడి నుంచి మహబూబ్‌నగర్ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బంధువులు మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

మక్తల్: ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ప్రమాదంలో మృతిచెందిన వారికి రూ. 25లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. అనంతరం ఎంపీడీఓ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, వెంకటేష్, చెన్నప్ప, కిష్టప్ప, రాజు, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా


కోస్గిలో కొలువుదీరిన గణనాథుడు వద్ద పూజలు చేస్తున్న కాలనీవాసులు

నారాయణపేట రూరల్ : జిల్లా కేంద్రంతోపాటు మండల వ్యాప్తంగా చవితి గడియల్లో వినాయకుడిని భక్తిశ్రద్ధల మధ్య ప్రతిష్ఠాపన చేశారు. గ్రామాలు, వాడవాడలో పెద్దఎత్తున లంబోదరులను ఏర్పాటుచేశారు. నవ రాత్రులు పూజలు చేసేందుకు ఆలయాలతోపాటు వివిధ సంఘాలు, యువత ఆధ్వర్యంలో మండపాలకు చేరిన ఉండ్రాలస్వామికి పూజలు చేశారు. అంతకుముందు విగ్రహాలను పురవీధుల గుండా ర్యాలీగా నృత్యాలు చేస్తూ మండపాలకు తరలించారు. అదేవిధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ఆర్టీసీ డిపోలో డీఎం లక్ష్మిసుధ పూజలు నిర్వహించారు.

నర్వ: వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో సోమవారం గణనాథుల విగ్రహాలను భక్తులు ప్రతిష్ఠించారు. అర్చకులు స్వామివారి అష్టోత్తర శతనామవాళి, పంచామృతాభిషేకం, మహామంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు.

మాగనూర్: మండలంలోని గణనాథుడు కాళమ్మ ఆలయం వద్ద కొలువుదీరగా, శివకాలనీలోని శివాలయం, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో, గౌడ్స్ యూత్, బీరలింగస్వామి యూత్, జైశ్రీరాం యూత్, నర్సింహాస్వామి ఆలయ మండలితోపాటు మరికొన్నిచోట్ల గణనాథులు కొలువుదీరాయి.

ధన్వాడ: వినాయకచవితి సందర్భంగా సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించారు. మారుతినగర్ కాలనీవాసులు మట్టి విగ్రహానికికి ముత్యాలతో అలంకరించి చంద్రయాన్–3 ఆకారంలో వినాయకుడిని ఏర్పాటుచేసి ప్రత్యే క పూజలు చేశారు. బీసీకాలనీలో వాయుపుత్ర యువజన సంఘం వారు 12తులాల వెండి, గవ్వలతో మట్టి వినాయకుడిని అలంకరించి ప్రతిష్ఠించారు. సాయంత్రం భజనలను నిర్వహించారు. అదేవిధంగా స్థానిక పాతపల్లిలో వివేకనంద ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ఏర్పాటుచేసిన గణనాతుడికి మంగళవారం పూజలు చేశారు. సంఘం అధ్యక్షుడు రవికుమార్, రామాంజనేయులు, చెన్నకేశవులు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో ఘనంగా వినయక చవితి ఉత్సవల వేడుకలను వాడ, వాడల నిర్వహించారు. ఈ మేరకు వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణపతి విగ్రహాలను ప్రతిష్టాపన చేయగా జెడ్పీవైస్ చైర్మ న్ సురేఖ, ఇతర ప్రజాప్రతినిధులు పూజలు చేశారు.

దామరగిద్ద: వినాయక చవితి సందర్భంగా సోమవారం సాయంత్రం ప్రత్యేక మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయులకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని వాడ వాడల్లో గణనాథులను ప్రతిష్ఠించి ఏడురోజుల పాటు పూజలు చేపట్టనున్నారు.


మక్తల్‌లో


పేటలోని సుభాష్‌రోడ్ శ్రీను ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో

నారాయణపేట: జిల్లా కేంద్రానికి సమీపంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం వినాయక చవిత సందర్భంగా ప్రతిష్ఠించిన వినాయకుడికి స్థానిక ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు కన్నా జగదీష్, విజయ్‌సాగర్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంలోని వివిధ అకృతులలో చేసినా గణనాథులు మండపాల్లో సోమవారం కొలువుదీరాయి. ఈమేరకు మండపాలను ఏర్పాటుచేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. అంతకుముందు గణనాథులకు పూజలుచేసి విగ్రహాలను బాజాభజంత్రీలతో మండపాలకు తరలించారు. ఈ సందర్భంగా గణనాథులకు ప్రత్యేకంగా తయారు చేసిన ఉండ్రాళ్ల పాయసం, పిండి వంటలను నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు లక్ష్మారెడ్డి, నర్సింహాగౌడ్, చంద్రకాంత్‌గౌడ్, కర్నిస్వామి, సత్యనారాయణగౌడ్, చంద్రశేఖర్, చీరాల సత్యనారాయణ, నాయకులు మధుసూదన్‌రెడ్డి, గణేష్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలో వివిధ అకృతులలో చేసినా గణనాథులు మండపాల్లో సోమవారం కొలువుదీరాయి. కిందిగేరిలో భవాని, భగత్‌సింగ్, శివాజీ, జైశ్రీరారం ఎస్సీ కాలనీలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఆలయంలో భారీ వినాయకుడిని ప్రతిష్ఠించారు. అంతకుముందు పాతబస్టాండ్ ఆంజనేయస్వామి ఆలయం వద్ద గణనాథులకు పూజలుచేసి ట్రాక్టర్లపై ఉంచి భాజాభజంత్రిలతో మండపాలకు తరలించారు.

కోస్గి: పట్టణంలోని మున్నూర్‌వీధిలో ఎప్పటిలాగే 18అడుగుల అతిపెద్ద వినాయకుడిని ప్రతిష్ఠించగా హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో స్థానిక శివాజీచౌరస్తాలో ప్రత్యేక రాకెట్ ఆకారంలో ఏర్పాటుచేసి మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఇదే క్రమంలో మండలంలోని అన్నిగ్రామాలతోపాటు పట్టణంలోని బహార్‌పేట, బీసీ కాలనీ, తెలుగు వీధి, కలాల్‌వాడీ, నాగులబావి, నర్సప్పకట్ట, పాశంవీదితోపాటు పలు కాలనీల్లో మరిన్ని ప్రత్యేకతలతో గణనాథులు కొలువుదీరారు.


పేటలో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి

ఊట్కూరు: మండలంలోని అన్ని గ్రామాల్లోని ఆలయాలు, ప్రధాన కూడలీల వద్ద యువకులు మండపాలను ఏర్పాటుచేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలుచేసి ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, అరవింద్, నాయకులు భాస్కర్, సుధాకర్‌రెడ్డి, రఘువీర్ పాల్గొన్నారు.


మద్దూరులో..


మరికల్‌లో..


దామరగిద్దలో..

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంక్‌మేనేజర్

మాగనూర్: ప్రజలు బ్యాంకులపై అవగాహన కల్గి ఉండాలని ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ సుమన్ అన్నారు. మండల పరిధిలో అడవిసత్యారంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు బ్యాంకులపై అవగాహన కల్పించి బ్యాంకుల ద్వారా ప్రజలకు కలిగే లాభాలను వివరించారు. అనంతరం అడవిసత్యారం గ్రామానికి చెందిన ఈడ్గి నరేష్ ప్రమాదవశాత్తు మృతిచెందడంతో తల్లికి రూ. 20లక్షల బీమా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జానకమ్మ, శివరాంరెడ్డి, జయనందరెడ్డి, ఆనంద్‌గౌడ్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటోస్టాండ్ ఏర్పాటు చేయాలని ధర్నా

నారాయణపేట: జిల్లా కేంద్రంలో ఆటో కార్మికులకు ఆటోస్టాండ్ ఏర్పాటుచేయాలని కోరుతూ ప్రగతిశీల ఆటో అండ్ మోటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిగ్రీకళాశాల గ్రౌండ్ నుంచి కొత్త బస్టాండ్ మీదుగా మున్సిపల్‌పార్క్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి బి.నర్సింహ మాట్లాడుతూ.. పేట కేంద్రంలో ఆటోస్టాండ్ లేదని, ఆటోస్టాండ్ కల్పించాలని, అధికారుల బెదిరింపులు ఆపాలని కోరారు. దశలవారీగా పోరాటం నిర్వహిస్తున్న అధికారులు మాత్రం స్పందించడం లేదన్నారు. వారికి ఆటోస్టాండ్, సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏఓ నర్సింగ్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రాము, కెంచె నారాయణ, ప్రశాంత్, సాయి వర్ధన్, యూసుఫ్, మాణిక్యప్ప తదితరులు పాల్గొన్నారు.


ఏఓ నర్సింగ్‌రావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

క్రీడా మైదానాన్ని పరిరక్షించాలి

ఊట్కూర్: మండలంలోని క్రీడామైదానాన్ని పరిరక్షించాలని ఏబీవీపీ మండల అధ్యక్షుడు బాలాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం పోలీస్‌క్వార్టర్స్ సమీపంలోని క్రీడామైదానంలో విద్యార్థులు కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ.. గత 50ఏళ్లుగా విద్యార్థులు, యువకులు ఇక్కడే క్రీడలు ఆడేవారని తెలిపారు. ఈ స్థలంలో కొందరు అక్రమంగా ప్లాట్‌చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ విషయమై ఉన్నత అధికారులు విచారణచేసి క్రీడా మైదాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు జగదీశ్‌గౌడ్, భరత్, అరుణ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రాణించాలి


షాట్‌పుట్ క్రీడలను ప్రారంభిస్తున్న సీఐ

నారాయణపేట రూరల్: రాష్ట్రస్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని రాణించాలని సీఐ రవిబాబు అన్నారు. పట్టణంలోని మినీస్టేడియం గ్రౌండ్‌లో మంగళవారం షాట్‌పుట్ జిల్లాస్థాయి ఎంపికలు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం లభిస్తాయన్నారు. స్పోర్ట్స్ కోటాలో సైతం ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవచ్చన్నారు. అనంతరం షాట్‌పుట్ క్రీడలను సీఐ ప్రారంభించారు. ఈ నెల 30నుంచి కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నాగురావునామాజీ, డీవైఎస్‌ఓ వెంకటేష్, వాలీబాల్ అసోసియేషన్ నాయకులు చిన్న వీరయ్య, రమణ, గోపాలం, హారిక, పీఈటీలు పర్వీన్‌బేగం, రాధిక పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

కోస్గి: చదువులో రాణించి ప్రతిభ చూపేందుకు పేదరికం ఏమాత్రం అడ్డుకాదని కాంగ్రెస్ నాయకులు అన్న కిష్టప్ప, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బస్వరాజ్ అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్, గౌహతి ఐఐటీలో సీట్లు సాధించిన విద్యార్థినులకు అభినందించారు. కోస్గి పట్టణానికి చెందిన కొత్తపల్లి కృష్ణాచారి అనారోగ్యంతో మృతిచెందగా అతడి భార్య భాగ్యలత తన ఇద్దరు కూతుళ్ల సౌమ్య, రమ్యలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించింది. పదో తరగతిలో అక్కాచెల్లెల్లు ప్రతిభ చూపడంతో మేధా అనే స్వచ్ఛంద సంస్థ ఇద్దరిని చదివించగా అక్కడ సైతం ప్రతిభచూపి సౌమ్య కామారెడ్డి వైద్యకళాశాలలోనూ, రమ్య అస్సాంలోని గౌహతి ఐఐటీకి ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రతిభ చూపిన విద్యార్థులను కాలనీవాసులు సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


విద్యార్థినులను సన్మానిస్తున్న నాయకులు

మట్టిగణనాథుల పంపిణీ



మద్దూరు: పర్యావరణానికి మేలుచేసే మట్టి గణనాథులను మండలంలోని మనగ్రోమోర్ సిబ్బంది సోమవారం ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 50 విగ్రహాలను ప్రజలకు అందజేశారు. ఈమేరకు సిబ్బంది మాట్లాడుతూ.. తమవంతుగా పర్యావరణానికి మేలుచేసే మట్టి వినాయకులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మనగ్రోమోర్ సిబ్బంది మహదేవ్, రఘు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ డైరెక్టర్‌కు సన్మానం



కోస్గి: తెలంగాణ స్టేట్ ఈజీఎస్ డైరెక్టర్‌గా ఎన్నికైన మాజీ ఎంపీపీ నాగులపల్లి ప్రతాప్‌రెడ్డిని మంగళవారం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. ఈమేరకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మధుకర్‌రావు, జెడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సాయిలు, ఎంపీడీఓ కాళప్ప, ఏపీఎం మాదవరెడ్డి తోపాటు పలువురు పాల్గొని ప్రతాప్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. మండలం నుంచి రాష్ట్ర డైరెక్టర్‌గా ఎంపిక కావడంపై అభినందనలు తెలిపారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



నారాయణపేట రూరల్ : మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై బీజేపీ మహిళామోర్చా నాయకులు హర్షంవ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. లక్ష్మి, ప్రమీళ, శ్వేత, జయశ్రీ, సుజాత పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌లు అమలు చేయాలి

దామరగిద్ద: కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రవేశపెడుతున్న బిల్లులో బీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ కోరారు. కేంద్రం మహిళ రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం సంతోషనీయమన్నారు. మహిళ రిజర్వేషన్‌పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఢిల్లీలో నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నట్లు తెలిపారు.

ఘనంగా మల్లికార్జునస్వామి ఉత్సవాలు

మరికల్: శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమాయ్యయి. వీరశైవ లింగయత్ ఆధ్వర్యంలో జల్దిబిందేసేవ రథోత్సవం నందికోల సేవ నిర్వహించారు. మంగళవారం పల్లకీసేవ, అగ్నిగుండం ప్రవేశం, పార్వతి పరమేశ్వరుల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ లింగం సంఘం కమిటీసభ్యులు పాల్గొన్నారు.


జల్దిబిందెతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ శీనయ్య

మద్దూరు: మండలంలోని రెనివట్లలో మంగళవారం ఎస్‌ఐ శీనయ్య గ్రామస్తులతో శాంతిసమావేశం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగల సందర్భంగా హిందూ ముస్లింలు కులమతాలకు అతీతంగా పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్‌నబి ఊరేగింపులో సమయంలో ప్రజలు సంయమనం పాటించాలన్నారు. అత్యవసర సమయంలో 100డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు శంకర్, ఇసాక్, భాస్కర్‌రెడ్డి, ప్రభాకర్, రాములు, విజయ్, లాలు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు


వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

మరికల్: మండలంలోని జిన్నారంలో మంగళవారం ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలను నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. అంతకుముందు అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. గ్రామంలో వేపతోరణాలను ఏర్పాటుచేసి ఉత్సవాలను జరుపుకున్నారు.

కృష్ణానీటితో దేవతామూర్తులకు అభిషేకం


కృష్ణానది నీటితో అభిషేకం చేస్తున్న ప్రజాప్రతినిధులు

మరికల్: పాలమూరు– రంగారెడ్డి పథకం ప్రారంభించడంతో గార్లపూర్ నుంచి తీసుకొచ్చిన కృష్ణానది జలాలను సోమావారం మండలంలోని అన్ని ఆలయాల్లోని దేవతామూర్తులకు అభిషేకం చేశారు. జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ, సర్పంచ్ గోవర్ధన్, వైస్ ఎంపీపీ రవి, ఎంపీటీసీలు సుజాత, గోపాల్, దేవతలకు కృష్ణానీటితో అభిషేకంచేసి పూజలు చేశారు. కార్యక్రమంలో విజయ్, శ్రీనివాస్, జగదీష్, సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్ ప్రవేశపెట్టడంపై హర్షం

ఊట్కూరు: పార్లమెంట్‌లో మంగళవారం మహిళా బిల్‌ను ప్రవేశపెట్టడంపై తెలంగాణ విజయవంతుల వేదిక ఉమ్మడి ఉపాధ్యక్షురాలు అరుణ, మహేష్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ మహిళా బిల్ ద్వారా సామాజిక రాజకీయాలలో మహిళలు బలోపేతమవుతారని తెలిపారు.

డీఈఓకు సమ్మెనోటీస్ అందజేత


డీఈఓకు సమ్మెనోటీస్‌ను అందజేస్తున్న కార్మికులు

నారాయణపేట: మధ్యాహ్నభోజన కార్మికులకు కనీస వేతనం రూ. 18వేలివ్వాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ.. ఈ నెల 28 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ మహ్మద్‌ఘనీకి సమ్మెనోటీస్ అందజేశారు. ఈ మేరకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం మాట్లాడుతూ.. మధ్యాహ్నభోజన కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, యూనిఫామ్స్ ఇవ్వాలని, వంటగదులు నిర్మించాలని తదితర డిమాండ్లతో ఈ సమ్మె జరుగుతుందని తెలిపారు. కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య, నాయకులు రవికుమార్ ముదిరాజ్, మణెమ్మ, సుశీలమ్మ, మాధవమ్మ, శివలీల తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి


సమ్మెలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్లు

మక్తల్: తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలను తక్షణమే పరిష్కరించి, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన విరమించేదిలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నర్సింహ, మండల కన్వీనర్ గోవిందరాజు, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి, ఏఐటీయూసీ నర్సింహ, అధ్యక్షుడు విజయలక్ష్మి, జమున, రాధిక, శ్రీలత, అంబిక, జయమ్మ, కవిత, లక్ష్మి, మల్లమ్మ, భాగ్యమ్మ, లింగమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.